క్లుప్తంగా

రెడ్‌క్రాస్ వాహనం ప్రారంభం

తిరుపతి అర్బన్: రెడ్‌క్రాస్ సొసైటీకి కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల కింద పుష్కిత్ టీఎంటీ బార్ కంపెనీ వారు స్పాన్సర్ చేసిన వ్యాన్‌ను జిల్లా కలెక్టర్ జీ.లక్ష్మీశ. పుష్పిత్ స్టీల్ ఎండీ పుష్పిత్‌గార్గ్‌తో కలిసి కలెక్టరేట్ కార్యాలయం వద్ద మంగళవారం జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ వాహనం ద్వారా రక్త దాతల నుంచి రక్త సేకరణ సులువవుతుందని తెలిపారు. పుష్పిత్ స్టీల్ సీఈఓ బలరామిరెడ్డి, డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీహరి, రెడ్‌క్రాస్ చైర్మన్ ప్రసాద్, కార్యదర్శి ప్రణీత్, ట్రెజరర్‌సుబ్బారావు పాల్గొన్నారు.

ట్రాక్టర్ కిందపడి యువకుడి మృతి


బాలాజీ (ఫైల్)

చంద్రగిరి: ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కింద పడి యువకుడు మృతిచెందిన ఘటన మంగళవారం మండల పరిధిలోని తొండవాడ జగనన్న కాలనీ సమీపంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం.. తిరుపతి రూరల్ మండలం, పాతకాల్వకు చెందిన వరదారెడ్డి, కుమారుడు బాలాజీ(18)తో కలిసి పిచ్చినాయుడుపల్లి నుంచి జగనన్న కాలనీకి సన్న కంకరను ట్రాక్టర్‌లో లోడ్ చేసుకుని బయల్దేరాడు. జగనన్న కాలనీ సమీపంలో ట్రాక్టర్‌ను ఆపి వరదారెడ్డి కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్లాడు. ఈ క్రమంలో ట్రాక్టర్ ముందుకు వెళ్లడంతో బాలాజీ ప్రమాదవశాత్తు ట్రాక్టర్ నుంచి కింద పడ్డాడు. అదే సమయంలో ట్రాలీ వెనుక చక్రాలు యువకుడిపై నుంచి వెళ్లడంతో తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు ఎస్‌ఐ అనిత ఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాలకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

ఇది దేవుడి 'కరుణ'!

- టీటీడీ అటవీ కార్మికుల నిరీక్షణకు తెర
- అడిగిన దానికన్నా మించి వేతనాలు
- టీటీడీ చైర్మన్ భూమనకు ఆత్మీయ సత్కారం


అటవీ కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి మంగళం: 'కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యాయి. 38 నెలల నిరీక్షణకు మంచి ఫలితమే లభించింది. ఆ కలియుగ వేంకటేశ్వరుడే టీటీడీ చైర్మన్ భూమన్ కరుణాకరరెడ్డి రూపంలో పంపారు. మేము అడిగిన దానికన్నా మరింత ఎక్కువగా వేతనాలు అందించి అండగా నిలిచారు'..అని టీటీడీ అటవీ కార్మికులు సంతోషం వ్యక్తం చేశారు. మంగళవారం తిరుపతి పద్మావతిపురంలోని ఎమ్మెల్యే, టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి నివాసంలో ఆత్మీయ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్య పరిష్కరించినందుకు టీటీడీ చైర్మన్‌ను కార్మికులు ఆత్మీయంగా సత్కరించారు. అలాగే సీపీఎం నాయకులు కందారపు మురళి, నాగరాజును దుశ్శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు.

నేను ఎర్రజెండా నీడన పెరిగిన వాడినే

అనంతరం టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి మాట్లాడుతూ తాను పేదల మేలుకోరి ఎర్రజెండా నీడన పెరిగానని తెలిపారు. కార్మిక, ఉద్యోగులందరూ సంతోషంగా ఉండాలని, బలహీనులకు న్యాయం జరగాలనే తాను టీటీడీలోని కాంట్రాక్ట్, కార్పొరేషన్, సొసైటీల్లో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగికి అండగా నిలిచానని చెప్పారు. కమ్యూనిస్టులతో తనకు భావ స్వారూప్యం ఉన్నందు వల్లే కొన్ని అంశాల్లో వారితో కలసి పని చేస్తున్నామన్నారు. ఈ మాత్రానికే వారి మీద బురద చల్లడం మంచిది కాదన్నారు. తన దృష్టికి వచ్చిన టీటీడీ డేటా ఎంట్రీ ఆపరేటర్లు, గోశాల కార్మికులు, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు, సెక్యూరిటీ సిబ్బంది సమస్యలపై చర్చించి వీలైనంత వరకు సమస్యలు పరిష్కారిస్తామన్నారు.

ఇలాంటి రాతలకు భయపడం

సీపీఎం నాయకుడు కందారపు మురళి మాట్లాడుతూ ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి టీటీడీ చైర్మన్ అయ్యాకే ఉద్యోగ, కార్మిక సమస్యలు వేగంగా పరిష్కారమవుతున్నాయని కొనియాడారు. ఇక పరిష్కారం కావనుకున్న సమయంలో టీటీడీ చైర్మన్, డెప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి చొరవ వల్ల అటవీకార్మికుల సమస్యలు పరిష్కారమయ్యాయని చెప్పారు. పారిశుద్ధ్య, పోటు కార్మికులు, కల్యాణకట్ట క్షురకులు ఇలా అనేక మంది తరఫున తాము పోరాటాలు చేస్తే తాము అధికార పక్షం అని కొన్ని పత్రికల్లో ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అలాంటి వాటికి తాము భయపడమని ఆయన స్పష్టం చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, టీటీడీలోని వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు


దక్కిలి: కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

దక్కిలి: పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు మంగళవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. ఇందులో సైదాపురం మండలం, కృష్ణారెడ్డిపల్లి గ్రామానికి చెందిన 20 మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. మర్లపూడి ఎంపీటీసీ సభ్యుడు, కృష్ణారెడ్డిపల్లి గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీనివాసులు, అంకయ్యతో కలిసి దక్కిలిలో తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో వారు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి తమవంతు కృషి చేస్తామన్నారు.

ఆలయ అభివృద్ధి పనుల పరిశీలన

తిరుపతి కల్చరల్: శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయ పునరుద్ధరణ పనులను టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి మంగళవారం పరిశీలించారు. ఆలయ పనుల పరిశీలనకు విచ్చేసిన ఆయన ముందుగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో చేపడుతున్న పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ మాట్లాడుతూ ఆలయ పునరుద్ధరణలో భాగంగా చేపడుతున్న పనులలో నాణ్యత కొరవకుండా ఆధ్యాత్మికత ఉట్టిపడేలా చూడాలన్నారు. వీలైనంత త్వరగా ఆలయ పనులను పూర్తిచేయాలని చెప్పారు. టీటీడీ చైర్మన్ వెంట మేయర్ డాక్టర్ శిరీష, డెప్యూటీ మేయర్ ముద్రనారాయణ, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ అతిథిసింగ్, ఆలయ చైర్మన్ కట్టాగోపీయాదవ్, వైఎస్సార్‌సీపీ నేతలు దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, తులసీయాదవ్, దొడ్డారెడ్డి మునిశేఖర్‌రెడ్డి, దొడ్డారెడ్డి శంకర్‌రెడ్డి ఉన్నారు.

'వైఎస్సార్‌సీపీకి' ముంగిలి'పట్టు'


ముంగిళపట్టు టీడీపీ నాయకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

- చెవిరెడ్డి అభివృద్ధికి అండగా నిలిచిన 20 టీడీపీ కుటుంబాలు
- కండువాలు కప్పి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించిన తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో దశబ్దాల తరబడి టీడీపీకి కంచుకోటగా ఉన్న పంచాయతీల్లో వైఎస్సార్‌సీపీ పట్టుబిగిస్తోంది. పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చేసిన అభివృద్ధి, సేవా కార్యక్రమాలకు నియోజకవర్గ వ్యాప్తంగా విశేష ఆదరణ లభిస్తోంది. టీడీపీ కంచుకోటలు సైతం బద్దలవుతున్నాయి. తాజాగా చంద్రగిరి మండలం ఎం.కొంగరవారిపల్లి పంచాయతీ, ముంగిలిపట్టుకు చెందిన 20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. మంగళవారం తుమ్మలగుంటలోని నివాసం వద్ద తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చొరవ, చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజలకు చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా యూత్‌జాయింట్ సెక్రటరీ యశ్వంత్‌చౌదరి ఆధ్వర్యంలో చేరిన వారిలో కే.నారాయణస్వామి, టీ.మురళి, కే.సురేష్, టీ.సీమాన్, కే.గణేష్, డీ.రాజేంద్ర, పేదర్, ఐ.రాజేష్, కే.మాధవి, టీ.పరిమళ, జీ.రేణుక, టీ.తంగమని, కే.లక్ష్మీదేవి, ఐ.మాధవి, కే.రెడ్డెమ్మ, పీ.సరస్వతి తదితరులు ఉన్నారు. పార్టీ పంచాయతీ అధ్యక్షులు బాబునాయుడు, సుధాకర్, చక్రవర్తి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు


తిరుపతి ఎస్పీ మల్లికా గార్గే

తిరుమల: తిరుమల శ్రీవారిని మంగళవారం ఏపీ మాజీ సీఎస్ఎల్వీ సుబ్రహ్మణ్యం, డిప్యూటీ స్పీకర్ కొల్లు వీరభద్రస్వామి, తిరుపతి నూతన ఎస్పీ మల్లికాగార్గే, ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సీవీ.నాగార్జున రెడ్డి దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీవారి దర్శనానంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనాలు అందించగా.. టీటీడీ అధికారులు ఘనంగా లడ్డూ ప్రసాదాలతో సత్కరించారు.

ప్రమాదంలో వ్యక్తి మృతి

తిరుపతి రూరల్: గుర్తు తెలియన వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం తెల్లవారుజామున తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వకుళామాత గుడి వద్ద చోటుచేసుకుంది. రూరల్ ఎస్ఐ షేక్షావలి కథనం.. చెన్నై రామలింగనగర్‌కు చెందిన అరుణ్‌కాంత్ (38) ద్విచక్ర వాహనంపై మంగళవారం తెల్లవారుజామున తిరుపతికి వస్తున్నాడు. వకుళామాత గుడి సమీపంలో పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు.

వీసీకి ఖాట్మండు ఆహ్వానం


మహిళా వర్సిటీ వీసీ భారతి

తిరుపతి సిటీ: పద్మావతీ మహిళా వర్సిటీ వీసీ డీ భారతికి నేపాల్‌లోని ఖాట్మండ్ యూనివర్సిటీ నుంచి ఆహ్వానం అందింది. ఈ మేరకు మంగళవారం ఆమె నేపాల్ బయలుదేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్య అంతర్జాతీయకరణలో భాగంగా ఇతర దేశాలలోని వర్సిటీలతో రీసెర్చ్ కొలాబరేషన్స్, ఫ్యాకల్టీ, స్టూడెంట్స్ ఎక్చేంజ్ ప్రోగ్రామ్, జాయింట్ డ్యుయల్ డిగ్రీ ప్రోగ్రామ్‌లు, విదేశీ విద్యార్థులు భారత్‌లో చదివేలా ప్రోత్సహించడం వంటి వాటిపై ఖాట్మండ్ యూనివర్సిటీలో జరిగే సమ్మిట్‌లో చర్చించనున్నట్లు తెలిపారు. భారత్, నేపాల్‌లోని సుమారు 150 యూనివర్సిటీల నుంచి వీసీ, ప్రతినిధులు ఈ సమ్మిట్‌లో పాల్గొంటారని ఆమె తెలియజేశారు.

ఎన్నికల్లో నోడల్ అధికారుల పాత్ర కీలకం

తిరుపతి అర్బన్: ఎన్నికల్లో నోడల్ అధికారుల పాత్ర కీలకమని కలెక్టర్ జీ.లక్ష్మీశ తెలిపారు. జిల్లాలో 2024 సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు. ఈ మేరకు మంగళవారం ఆయా శాఖల అధికారులతో సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రతి నోడల్ అధికారి నడుచుకోవాలని చెప్పారు. డీఆర్ఓ పెంచల్ కిషోర్, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవాలి

తిరుపతి ఎడ్యుకేషన్: సహిత విద్య ఉపాధ్యాయులు, భవిత టీచర్లు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని డీఈఓ డాక్టర్ వీ.శేఖర్ సూచించారు. తిరుపతిలోని ఎంఎంబీజీ పాఠశాల ప్రాంగణంలో మంగళవారం జిల్లా సమగ్రశిక్ష ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఒక్క రోజు ఇన్ సర్వీస్ ట్యాబ్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ సహిత విద్యావిభాగంలో ప్రత్యేక అవరాలు కలిగిన పిల్లలు ట్యాబ్‌లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. యాప్‌లను ఉపయోగించే విధానాలను వారికి నేర్పాలని సూచించారు. సహిత విద్య కో-ఆర్డినేటర్ చంద్రశేఖర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, రిసోర్స్ పర్సన్లు బీఎస్.నాయుడు, పీ.సునీల్, రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ వై.నరసింహం, రాష్ట్ర కన్సల్టెంట్ డాక్టర్ ఎస్.అమ్మినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్ పాటించాల్సిందే


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

తిరుపతి అర్బన్: ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కలెక్టర్ జీ.లక్ష్మీశ సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా సంబంధిత అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రదేశాలలో లైట్లు అమర్చాలని, సీసీ కెమెరాలు అమర్చాలని చెప్పారు. రవాణాశాఖ, పోలీసు శాఖ రోడ్డు ప్రమాదాలు జరగకుండా అనుక్షణం నిఘా ఉంచాలన్నారు. జిల్లా రవాణా శాఖాధికారి ఆదినారాయణరెడ్డి, రాష్ట్ర రవాణాశాఖ కమిటీ మెంబర్ ఎం.సునీల్‌చక్రవర్తి, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సుబ్రమణ్యం, డీఎంహెచ్ఓ ఎం.శ్రీహరి పాల్గొన్నారు.

ఘన వీడ్కోలు



ఆచార్య చక్రవర్తి రంగనాథన్‌ను సన్మానిస్తున్న వర్సిటీ అధికారులు

తిరుపతి సిటీ : జాతీమ సంస్కృత విశ్వవిద్యాలయం సాహితీ విభాగం అధ్యక్షులు ఆచార్య చక్రవర్తి రంగనాథన్ మంగళవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా వర్సిటీ అధికారులు, అధ్యాపకులు ఆయనను ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికారు. వర్సిటీ అధికారులు మాట్లాడుతూ రంగనాథ్ హయాంలో వర్సిటీకి నాక్ కమిటీ రావడం అభినందనీయమన్నారు. వర్సిటీ అధ్యాపకులు, డీన్‌లు హాజరయ్యారు.

జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో శ్రీచైతన్య ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న శ్రీచైతన్య విద్యాసంస్థ ఏజీఎం, డీన్‌లు

తిరుపతి ఎడ్యుకేషన్: జేఈఈ మెయిన్స్ తొలి విడత ఫలితాల్లో తిరుపతిలోని శ్రీచైతన్య విద్యాసంస్థ విద్యార్థులు ఉత్తమ పర్సంటైల్ స్కోరు సాధించినట్లు ఆ విద్యాసంస్థ ఏజీఎం బీవీ ప్రసాద్ తెలిపారు. ఈ ఫలితాల్లో జి.దివ్యకీర్తి 99.56, ఎ.ప్రేమానందరెడ్డి 99.48, వైఎల్.కుమార్‌రెడ్డి 99.47, ఎ.తేజస్వి 99.46, ఎంపీ. స్వామిబాబు 99.44, పీఎస్ చంద్ర 99.36, జి.గణేష్‌కుమార్‌రాజు 99.23, జి.యశ్వంత్‌సాయి 99.11, పీఎస్ చరణ్‌రెడ్డి 99.07 పర్సంటైల్ స్కోరు సాధించినట్లు తెలిపారు. వీరితో పాటు జేఈఈ మెయిన్స్‌కు హాజరైన తమ విద్యార్థుల్లో అధిక శాతం మంది ఉత్తమ పర్సంటైల్ స్కోరు సాధించినట్లు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులను ఆ విద్యాసంస్థ డీన్‌లు కేఎల్‌జీ ప్రసాద్, రామమోహన్‌రావు, సంపత్‌కుమార్ అభినందించారు.

ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు విధులు


సమావేశంలో మాట్లాడుతున్న చంద్రగిరి ఈఆర్వో, తిరుపతి ఆర్డీవో నిషాంత్‌రెడ్డి

తిరుపతి అర్బన్: రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఎన్నికల ప్రక్రియ కొనసాగుతుందని చంద్రగిరి నియోజకవర్గం ఈఆర్వో, తిరుపతి ఆర్డీవో నిషాంత్‌రెడ్డి పేర్కొన్నారు. తిరుపతి ఆర్డీవో కార్యాలయంలో ఆయన మంగళవారం రాత్రి చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని సెక్టోరల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ నిర్వహణకు ముందు, తర్వాత చేపట్టాల్సిన ఎన్నికల విధులపై దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల విధుల్లో ఉన్న కింది నుంచి ఉన్నత స్థాయి వరకు అంతా ఎన్నికల నియమావళిని గుర్తించి ముందుకు సాగాల్సి ఉంటుందని చెప్పారు. సమష్టిగా కృషి చేస్తే వందశాతం విజయవంతంగా ఎన్నికల ప్రక్రియను పూర్తిచేయడానికి వీలుంటుందన్నారు. ఇప్పటి నుంచే ఓ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని ఆయన స్పష్టం చేశారు. ప్రధానంగా సెక్టోరల్ అధికారులు ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం అడుగులు వేసి, ఎన్నికలు నిర్వహించాలని వెల్లడించారు.

పర్యావరణ పరిశుభ్రతతో ఆరోగ్యం

చంద్రగిరి: పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎన్ఎస్ఎస్ ప్రోగాం కో-ఆర్డినేటర్ డాక్టర్ లీలావతి తెలిపారు. తిరుపతికి చెందిన శ్రీపద్మావతమ్మ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆధ్వర్యంలో రెండు రోజులుగా మండల పరిధిలోని తొండవాడ పంచాయతీలో ఎన్ఎస్ఎస్ క్యాంపు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో పర్యటించి ప్రజలకు పర్యావరణ పరిశుభ్రతకు పాటించవలసిన పద్ధతులు నాటకం ద్వారా తెలియజేశారు. ప్రతి ఇంటిని సర్వే చేసి వారి ఆరోగ్య సమస్యల సమాచారం సేకరించారు. సర్పంచ్ మల్లం దీపిక రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మల్లం చంద్రమౌళిరెడ్డి, ఎంపీటీసీ నిరంజన్, అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మునిరేఖ, వలంటీర్లు పాల్గొన్నారు.





క్లుప్తంగా

సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

తిరుపతి కల్చరల్: బంజారాల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహరాజ్ జయంతి రోజును సెలవు దినంగా ప్రకటించాలని గిరిజన నవసమాజ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పాలిత్య శివశంకర్ నాయక్ ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతపురంలోని సవాగడ్‌లో నిర్వహించే రెండు రోజుల సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాల్లో భక్తులందరూ పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు.

రక్తదానంతో ప్రాణాలకు భద్రత



రక్తదాతలకు ప్రశంసా పత్రాలను ఇస్తున్న డీపీటీవో చెంగల్‌రెడ్డి

తిరుపతి అర్బన్: రక్తదానం చేయడం అంటే ప్రాణాన్ని దానం చేసినట్లుగా భావించాలని జిల్లా ప్రజా రవాణా అధికారి(డీపీటీవో)చెంగల్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా అలిపిరి డిపోలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది రక్తదానం చేశారు. వారందరికి డీపీటీవో చెంగల్‌రెడ్డి, డీఎం హరిబాబు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఆర్టీసీ ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తోందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డీఎం పుష్పలత, ప్రభాకర్, గోపాల్, నాగేశ్వరరావు, నారాయణ, రాము తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీవో కార్యాలయ ఏవోగా ప్రసన్నకుమార్



తిరుపతి అర్బన్: తిరుపతి ఆర్టీవో కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా(ఏవో) ఎ.ప్రసన్నకుమార్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. నాగలాపురం మండల తహశీల్దార్‌గా పనిచేస్తున్న ఆయన బదిలీల్లో భాగంగా తిరుపతి ఆర్టీవో కార్యాలయం ఏవోగా వచ్చారు. ఆయన మే 31వ తేదీన ఉద్యోగ విరమణ చేయనున్నారు.

వధూవరులకు ఎమ్మెల్యే పెళ్లి కానుక

తిరుపతి రూరల్: పెళ్లి బంధంతో సరికొత్త జీవితానికి నాంది పలుకుతున్న నవ వధూవరులకు ఎమ్మెల్యే చెవిరెడ్డి పెళ్లి కానుక అందజేస్తూ ఆశీర్వదిస్తున్నారని తుడా చైర్మన్, వైఎస్‌ఆర్ సీపీ చంద్రగిరి నియోజకవర్గ సమన్వయ కర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వేమూరు మాతమ్మ ఆలయంలో తడుకు సుబ్రమణ్యం, మునెమ్మల కుమారుడు లోకేష్ వివాహం సందర్భంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి పెళ్లి కానుకను మోహిత్‌రెడ్డి స్వయంగా అందజేశారు. 15వ తేదీ వేకువజామున సుముహూర్తాన లోకేష్, అనురాధ వివాహ బంధంతో దంపతులు కానున్నారు. ఈ క్రమంలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వారికి ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. నవ వరుడు, తల్లిదండ్రులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి కతజ్ఞతలు తెలియజేశారు. సర్పంచ్ నాగజ్యోతి, సుబ్రమణ్యం రెడ్డి, హేమావతి, పార్టీ డివిజనల్ అధ్యక్షుడు హేమాద్రి రెడ్డి పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థతో గ్రామ స్వరాజ్యం

- ఎమ్మెల్యే, టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి



రిబ్బన్ కట్ చేసి సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి



తుడా కార్యాలయం ఎదుట నూతన సచివాలయం శిలాఫలకం ఆవిష్కరణ



రైల్వే కాలనీలో నూతన సచివాలయ భవనంలో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి తుడా: గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థతో నాడు గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేశారని ఎమ్మెల్యే, టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి అన్నారు. 27, 44వ డివిజన్లకు సంబంధించిన వార్డు నూతన సచివాలయ భవనాలను ఆయన మంగళవారం మేయర్ శిరీష, కమిషనర్ అదితి సింగ్, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా స్థానికంగానే పరిపాలన అందించడంతోపాటు ప్రభుత్వపరంగా ప్రజలకు అందే అన్ని రకాల సంక్షేమం, ఇతర ప్రభుత్వ సేవలను వేగంగా, స్థానికంగా అందించేందుకు దోహదపడుతోందన్నారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటు ద్వారా 1.30 లక్షల మందికి శాశ్వత ఉద్యోగాలు, మూడు లక్షల మందికి పైగా వలంటీర్లకు సీఎం అవకాశాలు కల్పించారన్నారు. ఎన్నికలప్పుడు రాజకీయ నాయకులంతా గాంధీజీ కలలను సాకారం చేస్తామని హామీలు ఇచ్చిన వారేనని అన్నారు. దశాబ్దాలుగా ఆ దిశగా ఏ ఒక్క సీఎం కూడా అడుగులు వేయలేదన్నారు. జగనన్న సీఎం అయిన వెంటనే గ్రామ స్వరాజ్యం దిశగా అడుగులు వేసి, నేడు సాధించి చూపించారన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి సీఎం ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. మహిళలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక అంశాల్లో మెరుగైన వ్యవస్థను అమలు చేశారన్నారు తద్వారా మహిళా సాధికారత సాధ్యమైందన్నారు. నగర మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లిన చరిత్ర సీఎం జగనన్నకే దక్కుతుందన్నారు. ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు, ప్రభుత్వ అన్ని రకాల సేవలను స్థానికంగా, వేగంగా, అవినీతి రహితంగా అందించడంతో రాష్ట్రంలో సులభవంతమైన పాలన అందుతోందని పేర్కొన్నారు. రెండు డివిజన్లో నిర్మించిన నూతన వార్డు సచివాలయ కోసం రూ.1.20 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్ వెంకటరామిరెడ్డి 44వ డివిజన్ కార్పొరేటర్ నారాయణ, కార్పొరేటర్ తిరుపతి మునిరామిరెడ్డి, వైఎస్‌ఆర్ సీపీ నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, ముని రామిరెడ్డి, జల్లి తులసి యాదవ్, దొడ్డారెడ్డి శంకర్ రెడ్డి, చింతా రమేష్‌యాదవ్, చింతా భరణీయాదవ్ , దొడ్డారెడ్డి మునిశేఖర రెడ్డి, నాగిరెడ్డి, స్టోర్ నాదముని, దినేష్ రాయల్, శ్యామల, గీత, డీఈఈలు రాజు, శ్రావణి పాల్గొన్నారు.

నృత్య ప్రదర్శన



తిరుపతి మహతి ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ వార్షికోత్సవ వేడుకల్లో చిన్నారుల నృత్య ప్రదర్శన

వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

తిరుపతి(అలిపిరి): టీటీడీ జూనియర్ కళాశాలలు, పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరంలో వందశాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులు కార్యాచరణ రూపొందించాలని జేఈవో వీరబ్రహ్మం ఆదేశించారు. టీటీడీ పరిపాలన భవనంలో విద్యాసంస్థలపై మంగళవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రధానోపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. డీఈవో డాక్టర్ ఎం.భాస్కర్ రెడ్డి సూచనలతో విద్యాసంస్థల అభివృద్ధికి అందరూ కృషి చేయాలని కోరారు. ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

- 16న సప్త వాహనాలపై దర్శనమివ్వనున్న పద్మావతి అమ్మవారు



ఆలయంలోని ధ్వజస్తంభాన్ని శుద్ధి చేస్తున్న అధికారులు, సిబ్బంది

తిరుచానూరు(చంద్రగిరి): ఈ నెల16న రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా నిర్వహించారు. ఉదయం 6.30 నుండి 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజా సామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచ్చిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రమిశ్రమాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు. కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం సందర్భంగా మంగళవారం ఆలయంలో కల్యాణోత్సవం, ఊంజల్‌సేవలను రద్దు చేశారు. హైదరాబాదుకు చెందిన భక్తురాలు స్వర్ణకుమారి అందించిన పరదాల సెట్‌ను ఆలయంలో అలంకరించారు.

సప్త వాహనాలపై విహరించనున్న అమ్మవారు

ఈ నెల 16వ తేదీన రథసప్తమి సందర్భంగా శ్రీవారి పట్టపురాణి శ్రీపద్మావతి అమ్మవారు సప్త వాహనాలపై భక్తులను కటాక్షించనున్నారు. 16న ఉదయం 7.15 నుండి 8.15 గంటల వరకు సూర్యప్రభ వాహనం, ఉదయం 8.45 నుండి 9.45 గంటల వరకు హంస వాహనం, ఉదయం 10.15 నుండి 11.15 గంటల వరకు అశ్వ వాహనం, ఉదయం 11.45 నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు గరుడ వాహనంపై విహరించి అమ్మవారు భక్తులను కటాక్షించనున్నారు. మధ్యాహ్నం 1.15 నుండి 2.15 గంటల వరకు చిన్నశేష వాహనం, సాయంత్రం 6 నుండి రాత్రి 7 గంటల వరకు చంద్రప్రభ వాహనం, రాత్రి 8.30 నుండి 9.30 గంటల వరకు గజ వాహనంపై దర్శనమిస్తారు. మధ్యాహ్నం 3.30 నుండి సాయంత్రం 4.30 గంటల వరకు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలోని శ్రీకృష్ణస్వామివారి ముఖమండపంలో అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయంలో నిర్వహించే అన్ని సేవలను టీటీడీ రద్దు చేసింది. తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీసూర్యనారాయణ స్వామివారి ఆలయంలో ఉదయం 6 నుండి 7 గంటల వరకు స్వామివారు అశ్వవాహనాన్ని అధిష్టించి భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ కార్యక్రమంలో వీజీఓ బాలిరెడ్డి, ఆలయ ఏఈఓ రమేష్, సూపరింటెండెంట్ శేషగిరి, ఏవీఎస్ఓ శైలేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో టీడీపీ నిరసనలు తగదు

- అమ్మవారి ఆగ్రహానికి గురికాక తప్పదు
- గంగమ్మ ఆలయ చైర్మన్ కట్టా గోపియాదవ్



మాట్లాడుతున్న గంగమ్మ ఆలయ చైర్మన్ కట్టా గోపియాదవ్, కమిటీ సభ్యులు

తిరుపతి కల్చరల్: వెయ్యేళ్ల చరిత్ర కలిగి తిరుపతి నగర గ్రామ దేవతగా అశేష భక్తజన పూజలందుకుంటున్న పవిత్రమైన శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయాన్ని సైతం నిరసనలతో టీడీపీ నేతలు అపవిత్రం చేయడం దుర్మార్గమని ఆలయ చైర్మన్ కట్టా గోపియాదవ్ టీడీపీ నేతలపై మండిపడ్డారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన ఆలయ కమిటీ సభ్యులతో కలిసి మాట్లాడుతూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్లు కలిప్రేతాలతో ప్రజలను భ్రమలో పెట్టి పాలన సాగించిన ఘనత తెలుగుదేశం పార్టీదేనన్నారు. మాజీ సీఎం చంద్రబాబు బాటలోనే తిరుపతిలోని టీడీపీ నేతలు పయనిస్తూ మరింత దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఎండగట్టారు. అరాచక శక్తులుగా మారిన టీడీపీ నేతలు మంగళవారం నాడు గంగమ్మ ఆలయాన్ని తమ రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం హేయమైన చర్య అన్నారు. ఎంతో పవిత్రమైన గంగమ్మతల్లి ఆలయంలో అరుపులు, కేకలతో నిరసనలు చేపట్టి భక్తులను సైతం భయభ్రాంతులకు గురి చేసి ఆలయ ప్రాంగణంలోనే ఆందోళనలు చేపట్టడడం సిగ్గుమాలిన చర్య అన్నారు. టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి నగరంలోని అత్యంత ప్రాచీనమైన, పురాతనమైన చరిత్రకు చిహ్నాలుగా నిలిచిన ఆలయాలను మరింత ఆధునికీకరించే కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. దీన్ని చూసి ఓర్వలేని అరాచక శక్తులైన టీడీపీ నేతలు గంగమ్మ ఆలయంలో నిరసనలు తెలపడం దుర్మార్గమన్నారు. ఆలయ ప్రాంగణంలో నిరసనలు చేపడితే గంగమ్మతల్లి ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయ కమిటీ సభ్యులు వెంకటేశ్వరావు, రమణమ్మ, క్రిష్ణవేణమ్మ, హరినాథ్‌రెడ్డి, తాళ్లపాక పెద్ద గంగమ్మ ఆలయ చైర్మన్ బాబు యాదవ్ పాల్గొన్నారు.

విద్య తోడైతే ప్రపంచాన్నే శాసించవచ్చు

- ఎమ్మెల్యే సతీమణి చెవిరెడ్డి లక్ష్మి



చంద్రగిరి ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యాసామగ్రి అందుకున్న విద్యార్థినులతో చెవిరెడ్డి లక్ష్మి తదితరులు

చంద్రగిరి: విద్య తోడైతే ప్రపంచాన్నే శాసించే స్థాయి వరకు చేరుకోవచ్చునని ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పలు ఎంపీపీ, యూపీ, ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు విద్యాకానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల వద్దకు చేరుకున్న ప్రతి చోటా ఆమెకు విద్యార్థులు బ్రహ్మరథం పడుతూ స్వాగతం పలికారు. అనంతరం నోటు పుస్తకాలు, రైటింగ్ ప్యాడు, బ్రెయిన్ ఎక్సర్‌సైజ్ షీట్లను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యను అభ్యసించేందుకు ఆస్తులు, అంతస్తులు, కులమతాలు ఉండాల్సిన అవసరం లేదన్నారు. విద్యపై మక్కువ ఉంటే ఎంతటి వారికైనా వరిస్తుందని తెలిపారు. ఒక నిర్దేశిత లక్ష్యంతో ముందుకు సాగినప్పుడే ఏదైనా సాధించవచ్చునని గుర్తించుకోవాలని ఆమె విద్యార్థులకు సూచించారు. అబ్దుల్ కలాం లాంటి గొప్ప వ్యక్తులు సైన్స్ రంగంలో రాణించి ఎన్నో మైలురాళ్లను దాటారని, దేశ రాష్ట్రపతిగాను ఆయన అందించిన సేవలను ఆదర్శనీయమన్నారు. అదేకోవలో విద్యార్థులంతా నిలవాలనే ఉద్దేశంతో చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు విద్యా సామగ్రిని ఉచితంగా అందిస్తున్నారన్నారు. ప్రతి ఏడాది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం అనేక కార్యక్రమాలను వారు నిర్వహించినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బైజూస్ విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందిస్తున్న సంస్థ అధికారులు

తిరుపతి సిటీ: ఎయిర్ బైపాస్ రోడ్డులోని ఆకాష్ బైజూస్ విద్యా సంస్థల విద్యార్థులు మంగళవారం విడుదలైన జేఈఈ మెయిన్స్ మొదటి సెషన్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ చూపి టాప్ పర్సంటైల్ సాధించినట్లు అడమిక్ డైరెక్టర్ సీహెచ్ విజయకుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జేఈఈ మెయిన్స్‌లో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఆకాష్ బైజూస్ విద్యార్థి రిషి శేఖర్ శుక్లా వంద శాతం పర్సంటైల్ సాధించి అగ్రస్థానంలో నిలిచారని తెలిపారు. తిరుపతి బ్రాంచ్ నుంచి 20 మందికి 91 శాతంపైగా పర్సంటైల్ సాధించారని కొనియడారు. ఆర్.రిత్విక్ 99.34, కె.జయచంద్రారెడ్డి 99.11శాతం, ఎం.శివచరణ్ 98.69 శాతం సాధించి టాపర్స్‌గా నిలిచారన్నారు. అనంతరం మంచి పర్సంటైల్ సాధించిన విద్యార్థులను సంస్థ ప్రతినిధులు అభినందించారు. సంస్థ రీజనల్ సేల్స్ హెడ్ ఎం.భరత్ కుమార్, బ్రాంచ్ హెడ్ ఎం.నరసింహులు, శ్రీరామ రమేష్, గీతం విద్యాసంస్థల అధినేత తమ్మినేని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

శునకాల తరలింపు



ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం తిరుమలలో తిరుగుతున్న శునకాలను హెల్త్ కార్మికులు పట్టివేస్తున్నారు. ఇలా పట్టుకున్న కుక్కలను తిరుమలకు దూరంగా ఉన్న అటవీ ప్రాంతానికి తరలించారు. కుక్కలు తిరుమలలో తిరగకుండా చర్యలు చేపట్టారు.

- తిరుమల

క్లుప్తంగా

వైఎస్‌ఆర్‌ సీపీ కార్యకర్తకు నివాళి



మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

పాకాల: సచివాలయం–2 పరిధిలో మృతి చెందిన వైఎస్‌ఆర్‌ సీపీ కార్యకర్త పరమశివకు చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్‌ డాక్టర్‌ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి నివాళులర్పించారు. మంగళవారం మృతుడి స్వగ్రామం గాంధీనగర్‌కు చేరుకున్న హర్షిత్‌రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించాడు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ అన్ని సమయాల్లో అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభ్యసనా సామగ్రి పంపిణీ



విద్యార్థులకు విద్యాసామగ్రి అందిస్తున్న చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి

రామచంద్రాపురం: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఎమ్మెల్యే డాక్టర్‌ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సోదరుని కుమారుడు చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి నల్లందుల సుధాకర్‌రెడ్డి మంగళవారం విద్యాసామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు 15 ప్రభుత్వ పాఠశాలల్లోని 494 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, రైటింగ్‌ ప్యాడ్స్‌, బ్రెయిన్‌ ఎక్సర్‌సైజ్‌ పజిల్‌ షీట్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం జగనన్న స్ఫూర్తితో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి విద్యార్థులను ప్రోత్సహించేందుకు పలు కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏవీ బ్రహ్మానందరెడ్డి, జెడ్పీసీ ఢిల్లీరాణి, వైఎస్‌ఆర్‌ సీపీ మండల కన్వీనర్‌ చంద్రశేఖర్‌రెడ్డి, భాను కుమార్‌రెడ్డి, డివిజన్‌ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీలు, ఎంఈఓలు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష ప్రజలందరికీ సంపూర్ణ రక్ష

చంద్రగిరి: జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు ప్రజల ఆరోగ్యానికి సంపూర్ణ రక్షగా నిలుస్తున్నాయని చిన్నరామాపురం సర్పంచ్‌ రాగిణి సాగర్‌ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిన్నరామాపురం పంచాయతీ పరిధిలో ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత క్యాంపును నిర్వహించారు. అనంతరం ఆయుష్మాన్‌ భారత్‌ కార్డులను పంపిణీ చేశారు. మెడికల్‌ ఆఫీసర్‌ శివాజీ ప్రయాగ్‌, సెక్రటరీ గిరిబాబు, వైద్యులు కవిత, ప్రసాద్‌ రెడ్డి, వెంకటేష్‌ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వివాహ కానుక పంపిణీ

తిరుపతి రూరల్‌: పెళ్లి బంధంతో సరికొత్త జీవితానికి నాంది పలుకుతున్న నవ వధూవరులకు ఎమ్మెల్యే చెవిరెడ్డి పెళ్లి కానుక అందజేస్తూ ఆశీర్వదిస్తున్నారని తుడా చైర్మన్‌, వైఎస్‌ఆర్‌ సీపీ చంద్రగిరి నియోజకవర్గ సమన్వయ కర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వేమూరు మాతమ్మ ఆలయంలో తడుకు సుబ్రమణ్యం, మునెమ్మల కుమారుడు లోకేష్‌ వివాహం సందర్భంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి పెళ్లి కానుకను మోహిత్‌రెడ్డి స్వయంగా అందజేశారు. 15వ తేదీ వేకువజామున సుముహూర్తాన లోకేష్‌, అనురాధ వివాహ బంధంతో దంపతులు కానున్నారు. ఈ క్రమంలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వారికి ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. నవ వరుడు, తల్లిదండ్రులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి కతజ్ఞతలు తెలియజేశారు. సర్పంచ్‌ నాగజ్యోతి, మాజీ సర్పంచ్‌ సుబ్రమణ్యం రెడ్డి, ఉప సర్పంచ్‌ హేమావతి, పార్టీ డివిజనల్‌ అధ్యక్షుడు హేమాద్రి రెడ్డి పాల్గొన్నారు.

చంద్రగిరిలో...

చంద్రగిరి: ఎమ్మెల్యే డాక్టర్‌ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అందజేసిన ఎమ్మెల్యే వివాహ కానుకను మంగళవారం ఆ పార్టీ నాయకులు నూతన వధూవరులకు అందజేశారు. మండలంలోని పనపాకం పంచాయతీ పాకాలవారిపల్లికి చెందిన మమత, సునీల్‌, శానంబట్ల పంచాయతీకి చెందిన క్రాంతి కుమార్‌, భువన సాయి శ్రుతిలకు వివాహం నిశ్చయమైంది. ఈ సందర్భంగా సర్పంచ్‌ యశోద శంకర్‌యాదవ్‌, వైఎస్‌ఆర్‌ సీపీ డివిజన్‌ అధ్యక్షుడు పసల నాగరాజు, సింగల్‌ విండో చైర్మన్‌ వరలక్ష్మీ నూతన వధూవరులకు ఎమ్మెల్యే డాక్టర్‌ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్‌ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పంపించిన బంగారు తాళిబొట్టు, వెండి మెట్టెలు, భాసికాలు, ముహూర్తపు పట్టు వస్త్రాలు, శ్రీవారి లడ్డూ ప్రసాదం, అమ్మవారి పసుపు–కుంకుమతో కూడిన కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. కులమత, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి వివాహ కానుకను అందజేయడం సంతోషంగా ఉందని నూతన వధూవరుల కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. సీనియర్‌ నాయకుడు డాక్టర్‌ రెడ్డప్ప, మాతయ్య, నాగేశ్వర రావు, మునిరాజ, నరసింహారెడ్డి, భాస్కర్‌రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.





పనపాకంలో ఎమ్మెల్యే వివాహ కానుక పంపిణీ, పెళ్లి కానుకను అందజేస్తున్న వైఎస్‌ఆర్‌ సీపీ నాయకులు

భాకరాపేటలో...

భాకరాపేట: చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌ రెడ్డి నూతన వధూవరులకు అందజేసే పెళ్లి కానుకను జంగావాండ్లపల్లె గ్రామ సర్పంచ్‌ సింహాల విమల పెళ్లి కుమారుడు తల్లిదండ్రులకు అందజేశారు. మంగళవారం జంగావాండ్లపల్లె కు చెందిన పెళ్లి కుమారుడు భానోదయరెడ్డి తల్లిదండ్రులు కంభం సరస్వతి, ద్వారకనాథరెడ్డిలకి ఈ పెళ్లి కానుకను అందజేశారు. వైఎస్‌ఆర్‌ సీపీ నాయకుడు రెడ్డెప్పరెడ్డి పాల్గొన్నారు.

రామచంద్రాపురంలో...

రామచంద్రాపురం: మండలంలోని కాలేపల్లి గ్రామంలో త్వరలో వివాహం చేసుకోనున్న వధువు పూజిత తల్లిదండ్రులు నీరజమ్మ, గురవాచారికి వైఎస్‌ఆర్‌ సీపీ నాయకులు బీకిరెడ్డి, యశ్వంత్‌, సిద్దారెడ్డి, నెన్నూరు డివిజన్‌ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి మంగళవారం ఎమ్మెల్యే పెళ్లికానుక అందించారు.

పాకాలలో...

పాకాల: నూతన వధూవరులకు చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్‌ డాక్టర్‌ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పెళ్లి కానుకను అందజేశారు. మంగళవారం స్థానిక వైఎస్‌ఆర్‌ సీపీ నాయకుల చేతుల మీదుగా ఈ కానుకను రమణయ్యగారిపల్లిలో ఒక్కటి కాబోయే వధూవరులు మౌనిక, విశ్వనాథ్‌లకు అందజేశారు. సర్పంచ్‌ యువరాజు, రమేష్‌, హరినాయుడు, సిద్ధయ్య, శ్రీనాథ్‌, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.







పెళ్లికానుక అందజేస్తున్న సర్పంచ్‌ సింహాల విమల, పెళ్లికానుక అందజేస్తున్న వైఎస్‌ఆర్‌ సీపీ నాయకులు, శానంబట్లలో ఎమ్మెల్యే వివాహ కానుక అందజేత

విద్య తోడైతే ప్రపంచాన్నే శాసించవచ్చు



చంద్రగిరి ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యాసామగ్రి అందుకున్న విద్యార్థినులతో చెవిరెడ్డి లక్ష్మి

- ఎమ్మెల్యే సతీమణి చెవిరెడ్డి లక్ష్మి

చంద్రగిరి: విద్య తోడైతే ప్రపంచాన్నే శాసించే స్థాయి వరకు చేరుకోవచ్చునని ఎమ్మెల్యే డాక్టర్‌ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పలు ఎంపీపీ, యూపీ, ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు విద్యాకానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల వద్దకు చేరుకున్న ప్రతి చోటా ఆమెకు విద్యార్థులు బ్రహ్మరథం పడుతూ స్వాగతం పలికారు. అనంతరం నోటు పుస్తకాలు, రైటింగ్‌ ప్యాడు, బ్రెయిన్‌ ఎక్సర్‌సైజ్‌ షీట్లను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యను అభ్యసించేందుకు ఆస్తులు, అంతస్తులు, కులమతాలు ఉండాల్సిన అవసరం లేదన్నారు. విద్యపై మక్కువ ఉంటే ఎంతటి వారికైనా వరిస్తుందని తెలిపారు. ఒక నిర్దేశిత లక్ష్యంతో ముందుకు సాగినప్పుడే ఏదైనా సాధించవచ్చునని గుర్తించుకోవాలని ఆమె విద్యార్థులకు సూచించారు. అబ్దుల్‌ కలాం లాంటి గొప్ప వ్యక్తులు సైన్స్‌ రంగంలో రాణించి ఎన్నో మైలురాళ్లను దాటారని, దేశ రాష్ట్రపతిగాను ఆయన అందించిన సేవలను ఆదర్శనీయమన్నారు. అదేకోవలో విద్యార్థులంతా నిలవాలనే ఉద్దేశంతో చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్‌ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్‌ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు విద్యా సామగ్రిని ఉచితంగా అందిస్తున్నారన్నారు. ప్రతి ఏడాది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం అనేక కార్యక్రమాలను వారు నిర్వహించినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యా రంగంలో ఆంధ్రా ఆదర్శం



అభ్యసనా సామగ్రిని అందజేస్తున్న హర్షిత్‌రెడ్డి

పాకాల: దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం జగనన్న విద్యా రంగానికి పెద్దపీట వేసి ఆంధ్ర రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలబెట్టారని చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్‌ డాక్టర్‌ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ఇరంగారిపల్లి, మొగరాల, కొండేపల్లి, కృష్ణాపురం, నేలదానిపల్లి ఎంపీపీ పాఠశాలలు, మొగరాల జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు హర్షిత్‌రెడ్డి చేతుల మీదుగా అభ్యసనా సామగ్రిని వితరణ చేశారు. మంచి మనస్సుతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు, తుడా చైర్మన్‌ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సూచనలతో అభ్యసనా సామగ్రిని అందజేసిన హర్షిత్‌రెడ్డికి శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవర్గ వ్యాప్తంగా 395 పాఠశాలల్లో 23,150 మంది విద్యార్థులకు అభ్యసనా సామగ్రిని అందజేసినట్లు తెలిపారు. ప్రతీ ఏడాది విద్యార్థులకు ఎమ్మెల్యే సొంత నిధులతో విద్యా సామగ్రిని పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. తల్లిదండ్రులు గర్వపడేలా చదవాలని, దేశానికి మంచి పేరుప్రఖ్యాతులు తీసుకుని రావాలని విద్యార్థులకు సూచనలు చేశారు. ఎంపీపీ లోకనాథం, స్టేట్‌ బీసీ కార్పొరేషన్‌ డైరెక్టర్‌ రఘుపతి, కపిలేశ్వర్‌రెడ్డి, నర్సారెడ్డి, సర్పంచ్‌ వసంత, రహీం, వినాయక, తులసీరామ్‌, నంద, హరీష్‌, ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబసభ్యులకు పరామర్శ

తలారిపల్లి గ్రామంలో ఆకస్మికంగా మృతి చెందిన తలారి భార్గవ్‌ కుటుంబ సభ్యులను చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్‌ డాక్టర్‌ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పరామర్శించారు. తహశీల్దార్‌ కార్యాలయంలో భార్గవ్‌ తలారిగా పని చేసేవాడు.

విద్యను ప్రోత్సహించాలి

భాకరాపేట: విద్యను సమాజంలో అందరూ ప్రోత్సహించాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌ రెడ్డి సోదరుడు చెవిరెడ్డి రఘునాథరెడ్డి అన్నారు. మంగళవారం ఎర్రావారిపాళెం మండలంలోని చింతగుంట, కమలయ్యగారిపల్లె పంచాయతీల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, ఇతర సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో ప్రతి కుటుంబంలోని పిల్లల చదువులు మధ్యలో ఆగకూడదన్నదే తన అన్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ధ్యేయం అన్నారు. కంచన గుణశేఖర్‌రెడ్డి, చెంగల్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ఎంఈవో బాలసుబ్రమణ్యం, శివశంకర్‌ , వెంకట్రామిరెడ్డి, రమేష్‌, నరేష్‌, రామ్మోహన్‌, ధనంజయ, దాము, హరి, శంకరయ్య పాల్గొన్నారు.



పుస్తకాల కిట్లు అందజేస్తున్న చెవిరెడ్డి రఘునాథరెడ్డి

ఇచ్చిన హామీల కన్నా ఎమ్మెల్యే ఎక్కువే చేశారు

- సింగిల్‌ విండో చైర్మన్‌ మునీశ్వర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎంపీపీ లోకనాథం

పాకాల: గడిచిన కాలంలో మండలాన్ని ఎంతగానో అభివృద్ధి చేసుకున్నామని, ఇంత కాలం సహకరించిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఎంపీపీ లోకనాథం, జెడ్పీటీసీ నంగా పద్మజారెడ్డి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ లోకనాథం అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్‌ డాక్టర్‌ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తుడా నిధులు మండలానికి రూ.70 కోట్లు కేటాయించి అభివృద్ధి పనులకు సహకరించారని తెలిపారు. వైద్య, విద్య రంగాలతో పాటు అనేక శాఖల్లో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి ఎంతో పురోగతిని సాధించామని జెడ్పీటీసీ నంగా పద్మజారెడ్డి పేర్కొన్నారు. అనుకున్నదానికన్నా ఎక్కువే చేశారు మన ఎమ్మెల్యే అని సింగిల్‌ విండో చైర్మన్‌ మునీశ్వర్‌రెడ్డి తెలిపారు. నవరత్నాలను ప్రవేశపెట్టి ఐదేళ్ల కాలంలో వలంటీర్ల ద్వారా అర్హులందరికీ వాటి ఫలితాలను అందజేశారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు ఎమ్మెల్యే వ్యక్తిగతంగా పండుగలకు కానుకలు, కరోనా లాంటి సమయంలో గుడ్లు, కూరగాయలు, పండ్లు, మందులు సరఫరా, ప్రజల ఆరోగ్యం దృష్ట్యా మెడికల్‌ క్యాంపులు పెట్టి సుమారు 36 రకాల వైద్య పరీక్షలు నిర్వహించిన మహనీయుడు మన ఎమ్మెల్యే అని కొనియాడారు. రాబోయే ఎన్నికల్లో ఆయన వెంట నిలబడదామని పిలుపునిచ్చారు. ప్రస్తుతం రైతు నేస్తం ద్వారా రైతులకు నూతన విద్యుత్‌ కనెక్షన్లు త్వరగా ఇస్తున్నామని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ట్రాన్స్‌కో ఏఈలు, ఎ.జనార్దన్‌రావ్‌, ఎల్‌.ప్రశాంత్‌ తెలిపారు. పాకాల సర్పంచ్‌ ఎస్‌.కస్తూరి మాట్లాడుతూ పట్టణంలో ఓ రేషన్‌ డీలర్‌ సమయానికి రేషన్‌ సరఫరా చేయడం లేదని, దీంతో రేషన్‌ వినియోగదారులు అవస్థలకు గురి అవుతున్నారని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్‌ ఎంపీపీ నాగూర్‌–బి, బీసీ స్టేట్‌ కార్పొరేషన్‌ డైరెక్టర్‌ రఘుపతి, ఎంపీడీఓ కె.నాగేంద్రబాబు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించండి



నెరబైలులో పల్లెబాట కార్యక్రమంలో చెవిరెడ్డి మంజుల

భాకరాపేట: చంద్రగిరి వైఎస్‌ఆర్‌ సీపీ సమన్వయకర్త, తుడా చైర్మన్‌ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఆయన చిన్నమ్మ చెవిరెడ్డి మంజుల అభ్యర్థించారు. మంగళవారం ఎర్రావారిపాళెం మండలం నెరబైలు పంచాయతీలో పల్లెబాట కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి వైఎస్‌ఆర్‌ కాంగ్రెస్‌ పార్టీ చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ వైఎస్‌ఆర్‌ సీపీ ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ రెడ్డెమ్మ, జెడ్పీటీసీ కరుణాకర్‌రెడ్డి, నాగార్జునరెడ్డి, గుణశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ సుధాకర్‌రెడ్డి, హరినాథరెడ్డి, జేసీఎస్‌ కన్వీనర్‌ చెంగల్‌రెడ్డి, నరేష్‌, జయంత్‌, సర్పంచ్‌ వెంకట్రామిరెడ్డి, రామచంద్రారెడ్డి, సహదేవరెడ్డి, బాబు రెడ్డి, వెంకటసిద్దులు, బాలాజీ పాల్గొన్నారు.